నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన సంఘని బాబా, యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన గంగి సంతోష్, కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు తూర్పు రాజు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధ్యతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని, కార్యకర్తలకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ పాటిల్, సంగాని బాలయ్య, గండ్ల లక్ష్మణ్, ప్రవీణ్‌గౌడ్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేమ్రాజ్‌కల్లాలీలో వైద్య శిబిరం



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని కేమ్రాజ్‌కల్లాలీ గ్రామంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వృద్ధులకు ఈసీజీ 2డి ఎకో, 50 రకాల రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ రమేష్ దేశాయి సందర్శించి సేవలందించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి దస్తీరామ్, వైద్యులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందించాలి

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్
- బోధన్ జిల్లా ఆస్పత్రి తనిఖీ
- రోగులకు అందుతున్న సేవలపై ఆరా..
- వైద్యుల పనితీరుపై వివరాలు సేకరణ

నవతెలంగాణ-బోధన్

వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను తిరిగి పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. వారి కెస్ సీట్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా పరిధిలో 8 ఆస్పత్రులు ఉన్నాయని, వాటిలో రెండు ఏరియా హాస్పిటల్‌లు, మిగతా సి.ఎస్.సీ హాస్పిటల్‌లు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని బోధన్ ఆసుపత్రిని తనిఖీ చేసినట్టు వివరించారు. ఆసుపత్రిలో వైద్యుల హాజరు పరిశీలించి వారి విధి నిర్వహణ, బయోమెట్రి హాజరు, సమయపాలన పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అలాగే ఓపి, ఐపి సేవలను, డయాగ్నస్టిక్ సేవలను పరిశీలించినట్లు వివరించారు. ఆసుపత్రి నిర్వహణ, ఆస్పత్రిలో గ్రీనరీ, నీటి సరఫరాపై క్షుణ్ణంగా పరిశీలించారు.



వివరాలు ఆరా తీస్తున్న వైద్యవిధాన పరిషత్ కమిషనర్

అలాగే బ్లడ్ బ్యాంక్ నిర్వహణ పరిశీలించారు. రోగులకు ఆసుపత్రిలో పూర్తి వైద్య సేవలు అందుతున్నాయా లేవా అంటూ ఆరా తీశారు. ఎవరైనా రోగులు బయట నుంచి మందులు తెచ్చుకోవడం, ఇతర హాస్పిటళ్లకు పంపుతున్నారా అంటూ ఆయన ఆరా తీశారు. అలాగే స్పెషలిస్ట్ వైద్యుల పనితీరు, వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం పని చేస్తున్నారా..? అంటూ ప్రతి అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల మరమ్మతులు, ఆస్పత్రి భవన మరమ్మతులు అంశాలపై చేపట్టవలసిన వాటిపై వైద్యులతో మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ఇంచార్జ్ డాక్టర్ శివశంకర్, ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, వైద్యులు రహీం, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

పురాతన కట్టడాలను కాపాడుకోవాలి

- శ్రమదానంలో అందరూ పాల్గొనాలి
- కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-లింగంపేట్

పురాతన కట్టడాలను కాపాడుకోవాలని, ఆ బాధ్యత అందరిపై ఉందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మండల కేంద్రంలోని నాగన్నబావిలో శనివారం ఉదయం మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, ఐకెపి సిబ్బందితో కలిసి రెండు గంటల పాటు జిల్లా కలెక్టర్ పూడికతీత పనులు పాల్గొని శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన కట్టడాలు చరిత్రకు సాక్ష్యమని తెలిపారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. నాగన్న బావిలో పూడిక తీయడం వల్ల స్వచ్ఛమైన నీరు నిలువ ఉంటుందన్నారు. అలాగే భూగర్భ జలాలు పెంపొందుతాయని ఆయన వెల్లడించారు. మండల స్థాయి అధికారులతో పాటు యువకులు శ్రమదానంలో పాల్గొనడం వల్ల రెండురోజుల్లో కావలసిన పనిని రెండు గంటల్లో పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. స్వచ్ఛంద కార్యక్రమాల్లో యువత పాల్గొనడం అభినందనీయమన్నారు. శ్రమదానంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. నాగన్నగారి బావిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. శ్రమదానంలో పాల్గొన్న యువకులను కామారెడ్డి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగన్నగారి బావి పరిసరాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, తహసీల్దార్ నరేందర్, ఏపిఎం శ్రీనివాస్, ఏపీఓ అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్‌తో పాటు గ్రామ సమాఖ్య అధ్యక్షులు, మహిళలు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రమదానంలో పాల్గొన్న కలెక్టర్

మురికి కాలువ శుభ్రం చేసిన సిబ్బంది

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-భిక్కనూర్

డ్రైనేజీలలో మురికి చేరి దోమల బెడద పెరిగిపోతుండటంతో 'పేరుకుపోతున్న మురుగు' అనే శీర్షికన నవతెలంగాణలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన భిక్కనూర్ గ్రామపంచాయతీ అధికారులు డ్రైనేజీలలో పేరుకుపోయిన మురికి కాలువలను శుభ్రం చేయించారు. త్వరలోనే పట్టణంలో ఉన్న డ్రైనేజీలలో దోమల మందు పిచికారీ చేయిస్తామని పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ తెలిపారు.



మురికి కాలువలు శుభ్రం చేస్తున్న కార్మికులు

తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించబోతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, జడ్పీటిసి తీగల తిరుమలగౌడ్ ఆధ్వర్యంలో శనివారం జనజాతర కార్యక్రమ సమావేశానికి బయలుదేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామస్వామిగౌడ్, సీతారాం మధు, ఆశబోయిన శీను, సంతోష్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, రాములు, నర్సింలు, రమేష్, బాలరాజ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలున్నారు.

పనులు ప్రారంభించండి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు ఆగిపోయిన విషయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోగా.. వెంటనే స్పందించి పనులు చేపట్టాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి గ్రామంలో శనివారం గాదెపల్లి సాయిలు ఇల్లు కూలిపోయింది. సమాచారాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి పరిశీలించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జూకంటి సంగారెడ్డికి ఎమ్మెల్యే ఆదేశించారు. వజ్జపల్లి గ్రామ అధ్యక్షుడు స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే స్పందించి ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపినట్లు వారు వివరించారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఉమ్మడి మండలంలో గల గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని బోధన్ మండల ప్రత్యేక అధికారి ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడిన వెంటనే దానికి గల కారణాలను విశ్లేషించి సమస్య పరిష్కరించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాలలో బోరుబావులను అద్దె ప్రాతిపదికన తీసుకొని నీటి సౌకర్యం అందించాలన్నారు. ప్రజలు సమస్యను తెలిపిన వెంటనే అధికారులు స్పందించి ఆ గ్రామాన్ని పరిశీలించి తాగునీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో సాలూర మండల ప్రత్యేకాధికారి కృష్ణవేణి, ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్, ఎంపీఓ మధుకర్, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిట్టల్లా రాలిపోతున్నా పట్టదా..?

- ఆశాలను పట్టించుకోని ప్రభుత్వం
- ప్రభుత్వం ఆశాలకు పారితోషికం తక్షణమే చెల్లించాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆశాలు విధినిర్వహణలో పిట్టల్లా రాలిపోతున్నారని, ఇది ప్రభుత్వానికి పట్టదా అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ప్రశ్నించారు. ప్రభుత్వం ఆశాలకు పారితోషికం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో ప్రశాంత్‌కు ఆశావర్కర్ల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆశాలకు మార్చి నెల పారితోషికం ఇంకా రాలేదని తెలిపారు. ప్రతినెలా 2వ తేదీన రావాల్సిన పారితోషికాలు 5 రోజులైనా రాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అప్పు చేసి కుటుంబాలను పోషించే పరిస్థితికి రాష్ట్రంలో ఆశాలు నెట్టబడుతున్నారని వివరించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మార్చి నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని, ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రతినెలా 2వ తేదీన పారితోషికాలు చెల్లించే విధంగా చూడాలని కోరారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన అబ్బుమ్మ అనే ఆశావర్కర్ విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో మరణించిందని, మోపాల్ మండలం సరోజ అనే ఆశావర్కర్ విధి నిర్వహణలో వడదెబ్బ తగిలి మరణించిందని, మాలపల్లి ఆశావర్కర్ ఫాతిమా బి విధినిర్వహణలో వడదెబ్బ తగిలి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని, వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పనులు చేస్తున్న ఆశా కార్యకర్తలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులు, హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా సౌకర్యం ప్రభుత్వం నుంచి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనులు చేస్తున్న ఆశాకార్యకర్తలను గుర్తించడం లేదన్నారు. పని ఒత్తిడికి గురై అనేక మంది పిట్టల్లా రాలిపోతున్నారని, పాలకుల నిర్లక్ష్యం వల్ల కనీస బెనిఫిట్స్ పొందడం లేదన్నారు. అందుకని అబ్బుమ్మ సరోజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మరణించిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సుకన్య, లలిత, జిల్లా నాయకులు సాహెరా బేగం, అతియా బేగం, కౌసర్ బేగం, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నూర్జహాన్

రైతులకు రూ.500 బోనస్ చెల్లించాలి

- బీఆర్ఎస్ డిమాండ్
- రైతులకు మద్దతుగా దీక్ష

నవతెలంగాణ-కామారెడ్డి/ఎల్లారెడ్డి

రైతులకు క్వింటాలు మద్దతు ధరపై బోనస్ రూ.500 వెంటనే చెల్లించాలని, అకాల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రైతులకు మద్దతుగా మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన విధంగా రైతుకు క్వింటాలకు మద్దతు ధరపై రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని, వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అధికారులచే క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి అర్హులను గుర్తించి వారికి నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిప్పిరి ఆంజనేయులు, యంజి వేణుగోపాల్ గౌడ్, పరికి ప్రేమ్ కుమార్, పిప్పిరి వెంకటి, బాలమణి, నల్లవెల్లి అశోక్, గైని శ్రీనివాస్ గౌడ్, జూకంటి ప్రభాకర్‌రెడ్డి, గెరిగంటి లక్ష్మీనారాయణ, కుంబాల రవి, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి : రైతులకు మద్దతుగా దీక్షలో మాజీ ప్రభుత్వ విప్

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

ఎల్లారెడ్డి(లింగంపేట్) : వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి జాజాల సురేందర్ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రైతుల కోసం పోరుబాట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం రూ.25 వేలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి రైతులను ఆదుకుందన్నారు. మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ ఏగుల నర్సింలు, పార్టీ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి : మద్దతు దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి కొత్త బస్టాండ్ ప్రాంతంలో వ్యక్తి అదృశ్యమైనట్లు కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి మండల కేంద్రానికి చెందిన బుస్సా సాయిలు (36) అనే వ్యక్తి మానసికస్థితి సరిగా లేనందున ఎర్రగడ్డ, హైదరాబాద్‌లో గల హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో కామారెడ్డి కొత్త బస్టాండ్‌లో బస్సు దిగాడు. సాయిలు అతని తమ్ముడైన బుస్స భూపతికి పక్కనే ఉన్న షాపులోకి వెళ్లి వస్తానని చెప్పి.. తిరిగి ఎంతకు రాకపోయేసరికి బస్టాండ్‌లో, చుట్టుపక్కల అంతటా వెతికినా అతని ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన సాయిలుకు మతిస్థిమితం సరిగా లేదు. బ్లాక్ కలర్ షర్టు, బ్లాక్ కలర్ చెడ్డీని మాత్రమే ధరించి ఉన్నాడు. ఇతని ఎడమచేతి మట్టపై సిలువ గుర్తు గల పచ్చబొట్టు ఉంటుందని, ఇతని గురించి తెలిసిన వారు ఎవరైనా కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన ఎల్లారెడ్డి మండల సమీపంలోని ఎల్లారెడ్డి-కామారెడ్డి ప్రధాన రహదారిపై శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. నిజాంసాగర్ మండలం వల్లూరు గ్రామానికి చెందిన పెద్ది గంగాధర్ ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డి నుంచి అడవి లింగాల సమీపంలో వరికోత హార్వెస్టర్ వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చారు. అక్కడ పనులు ముగించుకొని తిరిగి ఎల్లారెడ్డి వైపు వెళుతుండగా ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి ఢీకొట్టడంతో అతనికి బలమైన గాయాలయ్యాయి. కాళ్లు విరిగిపోయాయి. చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

కుటుంబ కలహాలతో ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి బంజారా తండాలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపేట్ మండలం బంజారా తండాకు చెందిన అరుణ (32)తో తన భర్త వినోద్ గత కొన్ని రోజులుగా సంసార విషయంలో గొడవ పడుతూ ఉండేవాడు. శుక్రవారం సాయంత్రం కూడా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన అరుణ తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి విటల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ముగ్గురు కొడుకులున్నారు.

కుల బహిష్కరణ

- కేసు నమోదు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని దళిత కాలనీకి చెందిన లలిత కుటుంబాన్ని కుల సభ్యులు బహిష్కరించడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లలిత కుటుంబ సభ్యులు వివాహ సమయంలో జరిగిన గొడవల కారణంగా లలిత భర్త నర్సింలు మరణించిన సమయంలో అంత్యక్రియలకు సైతం కుల సభ్యులు ఎవరూ రాలేదు. కుల సభ్యులతో తనకు ప్రాణహాని ఉందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పట్టుకున్న పీడీఎస్ బియ్యం

11 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కామారెడ్డి

దోమకొండ మండలంలో అక్రమంగా పిడిఎస్ బియ్యం కొనుగోళ్లు చేపడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ సిఐ తిరుపయ్య తన సిబ్బందితో కలిసి దోమకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే గల ప్రశాంత్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. కస్బా ప్రశాంత్

హామీల అమలుకు ప్రజాపోరాటాలే పరిష్కారం

- పేదల కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకపార్టీల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ మాట్లాడుతూ.. ఓట్లు, సీట్లు, అధికారం దక్కించుకోవడానికి అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కాక ఆచరణలో విస్మరిస్తున్నారని ఈ క్రమంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కార్మిక హక్కులు రక్షిస్తామని అనేక హామీలు ఇచ్చిన బిజెపి.. నేటికీ అమలు చేయకపోగా ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మతం పేరుతో మూఢత్వం నింపి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యిందని ఆరోపించారు. మళ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు గతంలో అమలు చేయని హామీల గురించి ప్రస్తావించకుండా తప్పుడు పద్ధతిలో ప్రయత్నిస్తున్నారని ప్రజలు గమనించాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ఏ పార్టీనైనా ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఆ నాయకులను గద్దె దించాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడి ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలిచి ఎంసిపిఐ(యు), అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని స్లమ్ ఏరియాల్లో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని అన్నారు. పేదలు నివసించే కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు మైపాల్, సదానందం, నర్సింలు, సుజాత, రమేష్, జంగయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జబ్బర్‌నాయక్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌హెచ్‌వో

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో కెంపు అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్‌హెచ్‌ఓ గంగాధర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ గంగాధర్ మాట్లాడుతూ.. మండల కేంద్రం చుట్టుపక్కల వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉంటాయని, అటువంటి కుటుంబాలు వాటర్ బాటిల్ కొనుక్కోవాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. వారందరికీ ఈ చలివేంద్రం చాలా ఉపయోగపడుతుందని, యువకులు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, ప్రవీణ్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పాఠశాలలను సందర్శించిన అధికారులు



నవతెలంగాణ-భీంగల్

అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలలను ఎంఈఓ స్వామి, పంచాయతీ రాజ్ డి ఈ రాజేశ్వర్, ఏఈ మేఘన శనివారం పరిశీలించారు. మండలంలో బెజ్జోర గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ముచ్కూర్, లింగాపూర్ గ్రామాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికవ్వగా శనివారం ఆ పాఠశాలలో మౌలిక వసతులు మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీరును పరిశీలించి నివేదికను తయారు చేశారు. వీరి వెంట అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ఓపిఓలకు శిక్షణ


మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్

నవతెలంగాణ-ఏర్గట్ల

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఓపిఓలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ మాట్లాడుతూ... ఎన్నికల్లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో ఉన్నామని,ఇప్పటి నుండి పోలింగ్ సిబ్బంది అనే వారు ఎన్నికలు జరిగే వరకు ఏ రాజకీయ పార్టీకి ప్రచారం చేయవద్దని, నాయకులతో సన్నిహితంగా ఉండవద్దని అన్నారు. పోలింగ్ బూత్ లోకి వెళ్ళాక బ్యాలెట్ పేపర్లు కనబడేలా సెల్ఫీలు, ఫోటోలు దిగితే పోలింగ్ సిబ్బందిపై ఈసి కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ యూసుఫ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,ఎంపీఓ శివ చరణ్, ఏఓ అబ్దుల్ మాలిక్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు మందులు అందజేత


మందులు అందజేస్తున్న అడిషనల్ డీసీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

వడదెబ్బ తగలకుండా ట్రాఫిక్ సిబ్బందికి జేమ్స్ రోటరీ క్లబ్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ట్రాఫిక్ సిబ్బందికి ఇవ్వడం హెూమియోపతి మెడిసిన్స్‌ను అందజేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కోటేశ్వర రావు, ట్రాఫిక్ ఏసిపి నారాయణ, వన్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ వెంకట నారాయణ, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ దేవిదాస్, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ , హెూమియోపతి డాక్టర్ గోపికృష్ణ ట్రాఫిక్ సిబ్బంది హాజరయ్యారు

ఈత వనం దగ్ధం

- 4వేల చెట్లు దహనం


కాలిపోయిన ఈతచెట్లు

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఈత వనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు 4000 చెట్ల వరకు దగ్ధమైనట్ల గౌడ సంఘ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం అటువైపుగా వెళ్తున్న సమయంలో ఈత వనంలోని మధ్య భాగంలో మంటలు వ్యాపించడంతో 4000 చెట్ల వరకు దహనమయ్యాని అన్నారు. మంటలు ఆర్పి చెట్లను బతికించుకున్నట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు కావాలని ఈతవన మధ్య భాగంలో నిప్పు పెట్టి ఉండవచ్చని ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి శనివారం వరకు అధికారులు రాలేదని తెలిపారు. ఆఫీసుకు వచ్చి ఫిర్యాదు చేస్తే గాని తాము సంఘటన స్థలానికి రాలేమని ఆఫీసుకు వచ్చిన అనంతరమే ఈతవన దగ్ధ ప్రదేశానికి వస్తాం అన్నారని చెప్పారన్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన స్థానిక ఎక్సైజ్ సీఐ తోనే చర్చించాలని తమకు ఏమీ సంబంధం లేదని తెలిపినట్లు గౌడ సంఘ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం చెట్లు ఈత దశకు వచ్చాయని ఉపాధి దొరికే సమయంలో ఈత చెట్లు కాలిపోవడంతో తాము ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని గౌడ సంఘ సభ్యులు కోరుతున్నారు.

విజ్ఞాన యాత్రకు తరలిన ఆదర్శ విద్యార్థులు



విహార యాత్రకు వెళ్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం ఒక్క రోజు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారని ప్రిన్సిపల్ రాజేంద్ర సాహు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పియంశ్రీకి ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన యాత్రకు తీసుకొని పోచంపాడ్ వెళ్లామని అన్నారు. విద్యార్థులు ఎస్ఆర్ఎస్పి డ్యాం నిర్మాణం, అక్కడ జరిగే పవర్ జనరేషన్, ఇతర విజ్ఞానవిద్యా విషయాలను తెలియ చేసేందుకు తీసుకెళ్లామని తెలిపారు. కార్యక్రమంలో 6నుండి 9తరగతి విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపక ఉపాధ్యాయ బృందం ఎన్వి వి.సత్యనారాయణ, రాజకుమార్, ఏవి గణేష్, రాజు, సవిత, దీప్తి, రాధిక, వర్ష కవిత పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ అంకిత్
- సమావేశంలో మండల ప్రత్యేకాధికారులు


నవీపేట్: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్


ఏర్గట్ల: మాట్లాడుతున్న డీఎల్‌పీవో

నవతెలంగాణ-నవీపేట్

గ్రామాల్లో వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మండలంలోని మట్టయ్య ఫారం, మద్దేపల్లి గ్రామ పంచాయతీలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో తాగునీటి పంపు మోటార్ల పనితీరు, మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా గురించి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో నాగనాథ్, ఎంపీఓ రామకృష్ణ, ఆర్ డబ్ల్యూఎస్, పి ర్ ఏ ఈ లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: వేసవిలో గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి(ఆర్మూర్ డిఎల్పీఓ)శివకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని దోంచంద, తాళ్ళ రాంపూర్ గ్రామాల్లో గల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌లను, నీటి సరఫరా తీరును పంచాయితీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. నీటి సరఫరా జరుగుతున్న ఇంటి యజమానులతో మాట్లాడారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాటాల్డఆరు. తాగునీటి సమస్య రాకుండా చూడాలని, అందుకోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో తహసీల్దార్ మహమ్మద్ యూసుఫ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్, పంచాయతీ కార్యదర్శులు జాకీర్, అనిల్, రవి, శ్రీకాంత్, రాకేష్, భాజన్న, సంధ్యారాణి, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: వేసవికాలంలో తాగునీటి సమస్య నివారించేందుకు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్, మండల్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ స్థానిక మండలాధికారులతో ప్రత్యేక సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 21 గ్రామపంచాయతీలను నాలుగు క్లస్టర్ గా విభజించి అందులో ఏ ఒక్క గ్రామానికి నీటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో లింగం నాయక్, మండల తాసిల్దార్, ఎం పి ఓ ఇక్బాల్, మండల వ్యవసాయ అధికారి రవీందర్, మిషన్ భగీరథ ఈ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ముప్కాల్: గ్రామస్తులకు 'మినరల్ వాటర్' సౌకర్యం కల్పించాలని ప్రత్యేకాధికారి అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్ అన్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్, ల్యాండ్ సర్వేయర్ అధికారి సీహెచ్.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు మినరల్ వాటర్‌ను అందించేలా తగు చర్యలను తీసుకునేలా ప్రణాళికను రూపొందించారు. డ్రింకింగ్ వాటర్ అందేలా చూడాలని పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వనజ రాణి, ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్ చంద్ర, ఆర్ ఐ గంగారాం, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు విజయ్ కుమార్, శ్రీనివాస్, శంకర్, హన్మాండ్లు, గౌతమి, రాజ్యలక్ష్మి భరత్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: వేసవి కాలంలో ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ సెక్రెటరీలతో తాగునీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారులు అదరూ ప్రత్యేక దృష్టి సారించి. తాగునీటి సమస్యలు పరిష్కరించాలన్నారు కార్యక్రమం లో ఎంపీడీఓ, తహసీల్దార్, డి ఆర్డబ్ల్యూఎస్, ఎంపీ ఓ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, సెక్రటరీ లు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ఏ గ్రామంలో కూడా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, డిఆర్ డిఓ సాయ గౌడ్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో డిఆర్‌డిఓ సాయ గౌడ్ అధ్యక్షతన తాగునీటిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అవసరమైన చోట కొత్తగా బోర్లు వేయడంతో పాటు పైపులైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లు పాడైతే తక్షణమే మరమ్మతులు చేయించాలని పంచాయతీ ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చింత రాజ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదాశివ్, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ అమీర్ ఖాన్, మిషన్ భగీరథ ఏఈ శ్రావణ్ కుమార్, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

ఉపాధి పనులు పరిశీలన

- నర్సరీని పరిశీలించిన డిఆర్‌డిఓ


నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ, గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఓ సాయగౌడ్ సందర్శించి పరిశీలించారు. ఎండలు ఎక్కువైనందున నర్సరీల్లో మొక్కలకు ఉదయం, సాయంత్రం నీటిని అందించాలని నర్సరీల నిర్వాహకులకు సూచించారు. ఎండల నుండి మొక్కలను కాపాడేందుకు షెడ్ నెట్‌లను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కల సంరక్షకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు ఎండిపోతే కొత్త మొక్కలను సిద్ధం చేయాలన్నారు. లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న ప్రదేశాన్ని సందర్శించారు. కూలీల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండల తీవ్రత పెరిగినందున పని ప్రదేశంలో కూలీలు సేద తీరేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఎండల బారిన పడకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారం పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. పని ప్రదేశంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కూలీలకు సూచించారు. అంతకుముందు గ్రామపంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో పలు నివాస గృహాలను సందర్శించి పారిశుధ్య అన్ని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని గాంధీ నగర్‌లో వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్‌కు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, కార్యదర్శి సంధ్య, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు, తదితరులు ఉన్నారు.

పేదలకోసం సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త
- బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


నిజామాబాద్‌సిటీ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన బిజెపి పతక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ, అటల్, అద్వానీ ఆశయాలను, వారి పోరాట త్యాగాలను స్మరించుకుంటు బిజెపి జెండా ఆవిష్కరించారు. అనంతరం ధన్ పాల్ 34వ డివిజన్ మిర్చికాంపౌండ్‌లో జెండా ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని తెలిపారు. అట్టడుగు స్థాయి పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే దీన్ దయాల్ ఆకాంక్షలకు అనుగుణంగా దేశ ప్రజల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ అన్న కల్యాణ్ యోజన, ఆయుష్మాన్ భారత్, పసల్ భీమా యోజన, ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్, కరోనా వాక్సిన్ ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యకర్తల్తో కలిసి టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్స్, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్కొండ : భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం బాల్కొండ మండలంలోని బూత్‌లలో బీజేపీ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్ పార్టీ జెండా ఎగురావేశారు. కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, బీజేపీ మండల కార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, బూత్ అధ్యక్షులు మగ్గిడి లింగం, పిట్ల వినోద్, ఠాకూర్ రాము, ముత్యాల నందిన్, దుద్దెల గణేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముప్కాల్ : మండల కేంద్రంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మపురి అర్వింద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాయకుడు పద్మ-కిషన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్: రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చరిత్ర సృష్టించటం ఖాయమని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామంలో బీజేపీ జెండాను ఎగరవేసి కార్యకర్తలతో టిఫిన్ బైటక్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, రాజేందర్, నరేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్‌మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆలూర్ మండల అధ్యక్షులు కొత్తూరు గంగాధర్ (గిరీష్) బూత్ అధ్యక్షులు నేమిరి సురేశ్ గౌడ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ గుండం అరుణ్, స్వతంత్ర సమర యోధుడు ముస్కు రాములు, పాల్గొన్నారు.


ఆర్మూర్ :జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే

నేటి ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం



నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం అధ్యక్షతన కార్యకర్తల సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కమ్మర్ పల్లి మండలంలోని లలిత గార్డెన్‌లో ఈ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఏర్గట్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమ్మేళనానికి బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, నాయకులు బద్దం ప్రభాకర్, సున్నపు అంజయ్య, గద్దె గంగారాం,లక్కం నర్సయ్య, ఓర్సు రాములు, సహదేవ్, ప్రవీణ్ యాదవ్, కూతురు సాయన్న, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం (పి) సొసైటీ పరిధిలో ఆదివారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మోపాల్ సొసైటీ సీఈవో కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులందరూ కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఇస్సాపల్లి గ్రామానికి చెందిన గంగామణికి శనివారం పురిటి నొప్పులు అధికం కావడంతో 108లో నిజామాబాదుకు తరలిస్తుండగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమం గా ఉన్నారని తెలిపారు. వారిని జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించడం జరిగిందని 108 సిబ్బంది గణేష్, తిరుమలేష్ తెలిపారు.

ఎక్కడ పసుపు బోర్డు ఏర్పాటు చేశారో చెప్పండి..?

- కిసాన్‌సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

ఎంపీగా పనిచేసిన అరవింద్ ఎక్కడ పసుపు బోర్డు ఏర్పాటు చేశారో చెప్పండి అని జిల్లా కిసాన్ జనరల్ సెక్రెటరీ వేల్పూర్ ఏలేటి రాజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపిగా ఐదు సంవత్సరాల్లో ఎక్కడ మీరు పసుపు బోర్డు ఏర్పాటు చేశారు చెబితే కాంగ్రెస్ నాయకులం సందర్శిస్తామని తెలిపారు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి మరి రైతులకు మోసం చేసి అబద్దాలు మాట్లాడే ఘనత మీకే చెల్లిందని అన్నారు. వేల్పూర్ ముద్దుబిడ్డ కాంగ్రెస్ నాయకులు డి. శ్రీనివాస్ కుమారుడిగా స్వార్థ రాజకీయాల కోసం అబద్ధాలు మాట్లాడుతూ.. వేల్పూర్ మండల పరువు తీస్తున్నారని దుయ్యబట్టారు. ఫ్యాక్టరీలు ఎక్కడ తెరిపించారో ఎన్ని తెరిపించారో.. పసుపు బోర్డు ఏర్పాటుపై చర్చకు ఎక్కడికి వస్తారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారంటే తల్లి లాంటి పార్టీని, మీ కన్న తండ్రిని అవమానించినట్టు కాదా.. అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో కవితకు బుద్ధి చెప్పినట్లే ఈ ఎన్నికల్లో అరవింద్ మీకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నిజామాబాద్ ఎంపిగా జీవన్ రెడ్డి గెలవడం ఖాయం అని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు : ఎస్సై

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రోడ్లపై ధాన్యం ఎండ పొస్తే కేసులు తప్పవని జక్రం పెళ్లి ఎస్సై తిరుపతి శనివారం అన్నారు. జాతీయ రహదారి 44 పైన లేక ఇతర రహదారుల మీద ధాన్యం పోసి, వాహనదారులకు ఇబ్బంది కలిగించినా, అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల రైతులందరూ పోలీసు వారికి సహకరించి, జాతీయ రహదారి 44 పైన, ఇతర రహదారులపైన ఎటువంటి ధాన్యంను ఆరబోయ కూడదని సూచించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన సిద్దయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ 4000 రూపాయల ఆర్థిక సహాయాన్ని షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సిద్ధ రాములు, వెంకన్న గారి బాగారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జీవన్, ఎల్లయ్య, అనిల్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

తాగునీటి ట్యాంకులు పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామంలోని తాగునీటి ట్యాంకులను ఎంపీడీవో శంకర్, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. ప్రజలకు తాగునీటిని అందించే ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శి శివకృష్ణకు ఆదేశించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యకు కార్యదర్శులు బాధ్యులని ఆయన పేర్కొన్నారు.



ట్యాంకును పరిశీలిస్తున్న ఎంపీడీవో శంకర్

ఘనంగా బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

భారత తొలి ఉప రాష్ట్రపతి, మాజీ ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బుడ్డ విజయలక్ష్మి పోశెట్టి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇల్లెందుల రంజిత్ గౌడ్, రంగడి రాజు, కర్రెల శ్రీనివాస్, బుడ్డ చిన్న గంగారాం, బుడ్డ రవి, పోశెట్టి, దళిత సంఘాల యువకులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పలువురు

విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించాలి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు చదువుతోపాటు వివిధ పోటీ పరీక్షల్లో రాణించి భవిష్యత్తులో ఉత్తమ స్థాయిలో ఎదగాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టంలోని శ్రీవిజయ సాయి ఉన్నత పాఠశాలలో మై చాంప్స్ ఇండియా ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన ఒలింపిడ్ ఎగ్జామ్స్ ప్రథమ, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందించి మాట్లాడారు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో విద్యార్థులు బోధన్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే విద్యార్థుల అభ్యున్నతికి విద్యాసంస్థలు నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థుల ప్రగతికి కృషిచేసిన అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే ఎలక్ట్రానిక్ పరికరాలను ట్యాబ్, లాప్‌టాప్‌లను అందించారు. ఇంగ్లీషు సబ్జెక్టు నందు ర్యాంకు సాధించిన లోకేష్ పాటిల్‌కు ల్యాప్‌టాప్, సైన్స్ సబ్జెక్టులో ర్యాంకు సాధించిన సి.హెచ్.కీర్తనకు ట్యాబ్‌తో పాటు సర్టిఫికెట్లను, మెమోంటోలను ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ అందజేశారు. కార్యక్రమంలో మానాల మోహన్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, ఐఆర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఇన్వెస్టిగేషన్ అధికారులకు నూతన చట్టాలపై అవగాహన



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయ భవనంలో శనివారం నూతన చట్టాలపై ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసెక్యూషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి శనివారం కామారెడ్డి జిల్లా కోర్టు భవన సముదాయంలో సాధారణ సమావేశం నిర్వహించడంలో భాగంగా నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌కు నూతన చట్టాలపై అవగాహనా కల్పించారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ అశోక్ శివరాం నాయక్, అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ నిమ్మ దామోదర్‌రెడ్డి, కావేటి శేషు, భిక్కనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంపత్, కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్సైలు, కోర్టు లైసెనింగ్ ఆఫీసర్స్ శ్రీరాం, హన్మాండ్లు, అలిమోద్దీన్, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

- చేపలు పట్టి అమ్ముకోవాలి
- జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో ఎండలు ముదురుతున్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎండలు ముదురుతున్నందున కుంటలలో నీరు వేడి పెరుగుతుందని తద్వారా చేపల మృతి చెందే అవకాశాలున్నాయని, మత్స్యకార సంఘాల ప్రతినిధులు వెంటనే చేపలు పట్టి అమ్ముకోవాలని ఆయన కోరారు. జిల్లాలో మరికొన్ని చెరువులు, కుంటలలో నీటిమట్టం తగ్గుతున్నందున దీంతో చేపలు చనిపోయే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలోని మత్స్యకార సహకార సంఘాల సభ్యులు వెంటనే వారి వారి పరిధిలోని చెరువులు, కుంటలలో చేపలు పట్టి అమ్ముకొని ఆర్థికంగా బలపడాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

'వడదెబ్బ జాగ్రత్త'ల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పోస్టర్లను ఎంపీడీవో శంకర్ శనివారం ఆవిష్కరించారు. ఈ వేసవిలో ఎండలు మండిపోతూ ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం సాయంత్రం వేళల్లో తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాలని వారు సూచించారు. ప్రజలు నిమ్మరసం, ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గౌస్ మొయినుద్దీన్, సూపరిండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జీపీ వద్ద పోస్టర్ ఏర్పాటు

తాగునీటి ఎద్దడి నివారణకు

ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్

నవతెలంగాణ-రెంజల్

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీటిని అందించే బాధ్యతను అధికారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం తాగునీటి నివారణకై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటిని పొదుపుగా వాడే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. వేసవిలో మోటర్లు తరచుగా కాలిపోయే ప్రమాదం ఉన్నందున అదనంగా మోటార్లను జిపిలలో భద్రపరచుకోవాలని ఆయన సూచించారు. నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామ ప్రత్యేక అధికారులతో పాటు, కార్యదర్శులు సత్వర చర్యలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు ఒక ప్రత్యేక అధికారి రానున్నట్లు, ప్రతిరోజు ఆయన జిల్లాలోని గ్రామాలను ఆకస్మికంగా తనిఖీలు చేసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి కలీం, ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, మిషన్ భగీరథ డీఈ మున్నీనాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో ఆదివారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు మూడు సెంటర్లలో పరీక్ష నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మోడల్ స్కూల్‌లో ఏ, బీ సెంటర్లలో 400 మంది, సి సెంటర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సదాశివనగర్‌లో 136 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు 7 నుంచి 10వ తరగతి వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 7, 8వ తరగతిలో ఎంట్రెన్స్ ఎగ్జామ్ సదాశివనగర్ మోడల్ స్కూల్లో, 9, 10వ తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించనున్నామని విద్యార్థులు 9 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మధ్యాహ్నం రాసే విద్యార్థులు ఒంటిగంట వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు ప్యాడ్, బాల్ పెన్, పెన్సిల్, రబ్బర్ తదితర సామగ్రిని తీసుకొని రావాలని సూచించారు.



బెంచీలపై హాల్‌టికెట్ నెంబర్‌ను వేస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శనివారం మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకొని లాభాలను పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం చిన్నయ్య, సీసీలు భాస్కర్, శ్యామల, సునీత, రాజయ్య, మండల సమైక్య కార్యదర్శి మాధవి, గ్రామ అధ్యక్షురాలు స్వరూప, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా, అకౌంటెంట్ శారద, రైతు మదన్ మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని మరువలేం

- లింగాయత్ సమాజ్



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ ప్రభుత్వం లింగాయత్ సమాజ్ అభివృద్ధి పట్ల పాటు పడుతుందని అలాంటి పార్టీని ఎల్లవేళలా మరువలేమని లింగాయత్ సమాజ్ కులపెద్దలు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. లింగాయత్ సమాజ్ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకు శనివారం పెద్దఎక్లారా లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా లింగాయత్ సమాజ్ సంఘం పెద్దలు వెంకట్రావు, మహేష్, వసంతరావు, ప్రహ్లాద్ మాదయప్ప శేషరావు తదితరులతోపాటు గ్రామ పెద్దలు హనుమంతరావు దేశాయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలోని లింగాయత్ సమాజ్‌కు తగిన న్యాయం చేకూరుతుందని, అధికారంలోకి రాగానే లింగాయత్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. సమాజం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా మరువలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో తుక్కుగూడ జన జాతర సభకు తరలిన నాయకులు



తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడ చలో జన జాతర సభకు మద్నూర్, డోంగ్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చలో తుక్కుగూడ సభను విజయవంతం చేసేందుకు ప్రతి మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లినట్లు ఆ పార్టీ మండలాల అధ్యక్షులు తెలిపారు. మద్నూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, హనుమాన్లు, స్వామి, సంగమేశ్వర్, కొండ గంగాధర్, వట్నాల రమేష్, జావిద్ పటేల్, సచిన్ తరలివెళ్లారు.

ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలి

- డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్, ఎంపీడీవో గోపాలకృష్ణ

నవతెలంగాణ-బోధన్

మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బంది వారి విధులను సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని జిల్లా మాస్టర్ ట్రైనర్, ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపిఓలకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలింగ్ సందర్భంగా ఒకరోజు ముందే డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో హాజరుకావాలని, వారికి ఇచ్చిన సామగ్రిని సక్రమంగా చూసుకోవాలని తదనంతరం కేటాయించిన గ్రామానికి చేరుకోవాలని సూచించారు. అంతేకాని విధులలో నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ఏపీవో ఓపీఓలను సమన్వయం చేసుకొని పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల రోజు స్థానిక బి.ఎల్.ఓల సేవలు కీలకమని ఓటు హక్కు వినియోగంలో వారి సహాయం తీసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ బూత్‌లో సరైన సౌకర్యాలు, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల నిబంధనలను అమలు చేసేలా చూసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ జరిగే ఉదయం 5 గంటలకే మాక్‌పోలింగ్ నిర్వహించి ఈవీఎంల పనితీరుపై సరిచూసుకోవాలన్నారు. అలాగే ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ఓటింగ్ ముగిసిన అనంతరం ఈవీఎం మిషన్లను అధికారులకు అందించే వరకు బాధ్యతతో మెలగాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఎన్నికల శిక్షణ అధికారులు అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో గోపాలకృష్ణ

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



మట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు

నవతెలంగాణ-రెంజల్

సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి విద్యార్థులను సంసిద్ధత చేసినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు నేరాలపై అవగాహన కల్పించారు. స్థానిక ఏఎస్ఐ ప్రభాకర్, గణేష్ ఆధ్వర్యంలో వారు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీస్‌శాఖ సిబ్బంది శృతి, మమత, ప్రమీల, పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయిరెడ్డి, ఉపాధ్యాయులు పరమేశ్వర్, సాయన్న, రాధా, శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం సైబర్ అంబాసిడర్ ఆన్లైన్ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులు మనోజ్, అజయ్, అక్షయ, దీపికలకు ప్రశంస పత్రాలను అందజేశారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పలు మండలాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు.

కామారెడ్డి :కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతారా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ జాతీయ భావం పెంపొందించే ఉద్దేశంతో ఏర్పడిందని అన్నారు.

బోధన్ :బోధన్ పట్టణంలో శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రైల్వే గేటు వద్ద బిజెపి రాష్ట్ర నాయకులు నర్సింహారెడ్డి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 24వ వార్డు హనుమాన్ టేకిడిలో "టిఫిన్ బాక్స్ బైటాక్" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్ (చిన్ను), బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గొడుగు ధర్మపురి, హన్మండ్లు చారి, బిజెపి బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసు, అరవింద్, సీనియర్ నాయకులు సింది విజయ్, మోహన్, గుంత గంగాధర్, రమణాచారి, వెండి గంగాధర్, కలికోట కృష్ణ, గౌతమ్ గౌడ్, పోశెట్టి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని :బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్‌దయాల్, శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షులు విట్టల్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గణేష్‌సింగ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ అరికెల సాయరెడ్డి, సీనియర్ నాయకులు మహేష్, ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్‌గౌడ్, శేఖర్ గాండ్ల శీను తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి : జెండా ఎగురవేత

జహీరాబాద్ పార్లమెంట్ కో మైనార్టీ సెల్ ఇంచార్జిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్

నవతెలంగాణ-లింగంపేట్

జహీరాబాద్ పార్లమెంట్ కో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఇన్చార్జిగా లింగంపేట్ గ్రామానికి చెందిన రఫీయొద్దీన్‌ను నియమించారు. జాతీయ అధ్యక్షులు మైనార్టీ డిపార్ట్మెంట్ తెలంగాణ ఇంచార్జి ఫారెన్ అజీమ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశానుసారం నియామకపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రఫీయొద్దీన్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని, సురేష్ షెట్కర్‌ను గెలిపిస్తామని తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఏపిఎం చిన్నయ్య



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం చిన్నయ్య

నవతెలంగాణ-రెంజల్

రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్ర యించి మోస పోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం చిన్నయ్య స్పష్టం చేశారు. మండలంలోని బోర్గం, అంబేద్కర్‌నగర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తాము పండించిన పంటను విక్రయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి మాధవి, సీసీలు కృష్ణ, శ్యామల, సునీత, రాజయ్య, గ్రామ సంగం అధ్యక్షులు సవిత, స్వరూప, గంగు భాయ్, ప్రమీల, రైతులు మేత్రి రాజు, రాము, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

8న ఉగాది కోకిలల ధూంధాం

నవతెలంగాణ-కంఠేశ్వర్

హరిదా రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం, ఇందూరు యువత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 8న నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఉగాది కోకిలల ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చడి వితరణ, కవి సమ్మేళనం, కవి సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని ఆయన వివరించారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు, కవయిత్రులు సామాజిక చైతన్యం కలిగించే కవితలతో రావాలని ఆయన కోరారు. నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన సాహితీవేత్తలు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు ఉచిత ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఈనెల 7న శ్రీమాన్ కార్యాలయం మామిడిపల్లిలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు సమాజ సేవకుడు కొత్తూరు అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రముఖ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్, నరాల డాక్టర్లు, గ్యాస్ట్రో గెన్ట్రోలిస్ట్ డాక్టర్లు ప్రత్యేక పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి సలహాలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ శిబిరం ఉదయంనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు వివరాలకు 94400 3838 9 నంబర్కు సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎర్రటి ఎండలో ఉపాధి పనులు

- జాడలేని టెంట్లు
- ఇబ్బందులు పడుతున్న కూలీలు

నవతెలంగాణ-భీంగల్

ప్రస్తుతం వేసవి కాలం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నుండి 45 వరకు ఉన్న తరుణంలో ప్రజలు అత్యవసర సమయంలోనే బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ, ప్రభుత్వాలు ఆదేశాలు చేస్తుంటే మరోపక్క అదే ఉష్ణోగ్రతలో ఉపాధి పనులను ఎర్రటి ఎండలోనే కొనసాగిస్తున్నారు. పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు తాగునీరు, అనుకోకుండా కూలికి ఏదైనా అయితే ప్రథమ చికిత్సను అందించేందుకు హెల్త్ కిట్లు, ఎండే నుండి సేద తీరేందుకు టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడ ఈ వసతులు కల్పించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో కూలీలు చేసేది ఏమీ లేక ఎర్రటి ఎండలోనే పనులు చేస్తు వడదెబ్బకు గురవుతున్నారు.

భీంగల్ మండలంలోని గ్రామాలలో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం పని లేని వారికి ఉపాధి కల్పించి వారికి పని ప్రదేశాలలో కావలసిన సౌకర్యాలను అందజేయాలి. కానీ సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమౌతుందని చెప్పొచ్చు. ఈ పథకంలో భాగంగా ప్రతినిత్యం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలు తాగునీటిని ఇంటి నుండి బాటిళ్లతో తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది . ఏప్రిల్ ఒకటి నుండి నీటి వసతిని కల్పిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. కూలికి ప్రమాదవశత్తు ఏమైనా జరిగితే ప్రథమ చికిత్స అందించేందుకు హెల్త్ కిట్లు, టెంట్లు ప్రభుత్వం నుండి అందలేదని సమాచారం. 2011 నుండి ఇప్పటివరకు పని ప్రదేశాలలో ప్రభుత్వం టెంట్ల ఏర్పాటుకు నిధులను మాత్రం అందజేయలేక పోతుంది. ఫలితంగా ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలోనే పనులు చేయాల్సిన పరిస్థితి ఉంది.

చెట్టు నీడలే శరణ్యం..

పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధి కూలీలు ఎండ నుండి సేద తీరేందుకు చుట్టుపక్కల గల చిన్నచిన్న చెట్లే శరణ్యం అంటున్నారు. ఉపాధి పనులు చెరువుల్లో నడవడం వల్ల కొన్ని కొన్ని ప్రదేశాలలో ఆ చెట్లు కూడా ఉండకపోవడంతో ఎండ దెబ్బకు గురై అనారోగ్యాల పాలవుతున్నారు. వడదెబ్బ తాకిడికి ఉపాధి కూలీలు మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నాయి.



ఎండలో ఉపాధి పనులు చేస్తున్న గ్రామస్తులు

సమగ్ర విచారణ జరిపించాలి

- గిరిజన శక్తి డిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డ్రగ్స్ ఆ తర్వాత అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్లు ఇటీవల వచ్చిన వార్తా కథనాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ యూనివర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీను నాయక్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనేక మంది పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్న యూనివర్సిటీలో ఇలాంటివి జరగడం, యూనివర్సిటీకి ఒక మాయని మచ్చ లాంటిదన్నారు. ఈ విషయమై యూనివర్సిటీ ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి ఎవరెవరి పాత్రలు ఉన్నాయో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి జరగకుండా, యూనివర్సిటీ పాలనాధికారులు సక్రమంగా బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ పట్టణంలో కృషి స్కూల్ (సబ్ స్టేషన్) దగ్గర వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా బొదిరే స్వామి మాట్లాడుతూ రైతలు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో రైతులు సందు దాసు, మల్లెల క్రాంతి, పోల్సాని బొర్రన్న, ఇర్ల లింబన్న, లింబగిరి శ్రీను, పురశ్తు నర్సయ్య, బొదిరె స్వామి, నర్సయ్య, అనంత రావు, నాగేంద్ర మహేష్, సురేష్, అనిల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన భారతీయ చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా న్యాయస్థానముల సముదాయంలో కొత్త న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సన్హిత్ - 2023, భారతీయ నాగరిక్ సురక్షా సన్హిత్- 2023, భారతీయ సాక్ష అధినియం - 2023పై నిజామాబాద్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బూసారపు రాజేష్‌గౌడ్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీనర్సయ్య క్లుప్తంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రవిరాజ్, బంటు వసంత్, రాజారెడ్డి నిజామాబాద్ డివిజన్‌లోని పోలీసు అధికారులు, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు ఆఫీసర్లు, పాల్గొన్నారు.

నేడు ఇఫ్తార్ విందు

- కాంగ్రెస్ ప్రముఖుల రాక

నవతెలంగాణ-ముప్కాల్

రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు ముస్లిం సోదరులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇఫ్తార్ విందుకు పార్లమెంట్ అభ్యర్థి టి.జీవన్ రెడ్డితో పాటు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి వస్తున్నట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

మానాల మోహన్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్



మానాలను సన్మానిస్తున్న పలువురు

తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మానాల మోహన్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్టు సిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ మోహన్ రావు, పి ఎస్ఎస్ఎమ్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానం మహాశక్తి క్షేత్రాన్ని సందర్శించి, నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత పంచాయతీ జిల్లా అధికారి బొడ్డు దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఫకీర్ అరెస్టు

- దొంగలించిన డబ్బు రికవరీ

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో భిక్షాటనకు వచ్చిన ఫకీర్ ఓ యువతి వద్దనుండి 40 వేల డబ్బులను దొంగలించిన ఫకీర్ షేక్ హైమద్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై యాదగిరి గౌడ్ శనివారం తెలిపారు. నిజామాబాద్ ఏసిపి, సిఐ ఆదేశాల మేరకు యువతి నవనీత ఫిర్యాదు మేరకు రెండు టీంలతో 24 గంటల్లో ఆర్మూర్ లోని రంగచారి నగర్ కాలనీకి చెందిన షేక్ హైమద్ ను పట్టుకొని ఆయన వద్ద నుండి 40 వేలకు గాను 34 వేల రూపాయలు రికవరీ చేశారు. అనంతరం అతన్ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవాలి

- మీడియా ప్రతినిధులకు కూడా అవకాశం
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పోలింగ్, కౌంటింగ్ కవరేజ్ కోసం ఎలక్షన్ కమిషన్ ద్వారా మీడియా పాసులు (అథారిటీ లెటర్స్) పొందనున్న మీడియా ప్రతినిధులకు కూడా ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతించిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 20 లోపు సంబంధిత శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి కార్యాలయంతో పాటు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు, డీపీఆర్ఓ కార్యాలయం నుండి కూడా పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుండి సైతం డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని, హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం కల్పించబడదని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున పోస్టల్ బ్యాలెట్ వినియోగించదల్చిన మీడియా ప్రతినిధులు డీ.పీ.ఆర్.ఓ కార్యాలయంను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్లు మంజూరు చేయండి

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ఎంపీ అర్వింద్ లేఖ

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్‌లో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణాన్ని ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లుగా నాగారంలోని డైట్ కళాశాలలో తాత్కాలికంగా కొనసాగుతున్న నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం, భవన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడంతో ఏప్రిల్ ఒకటి నుండి కొత్త భవనంలోకి మారిందని, ప్రస్తుతం ఉన్న తరగతులకు ఒక సెక్షన్ మాత్రమే ఉందని, కావున రెండో సెక్షన్ మంజూరు చేస్తే మరింత మంది విద్యార్థులకు విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనికి పూర్తిగా సహకరించాలని పేరెంట్స్ కమిటీ ఎంపీ అర్వింద్‌ని కోరగా తక్షణమే స్పందించి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధానికి లేఖ రాశారు. ఇటీవలే ఈ కేంద్రీయ విద్యాలయం అన్ని హంగులతో ఉన్న కొత్త భవనంలోనికి మారిందని, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు, తరగతుల గదులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలే ఒకటో తరగతిలో ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల అయిందని, గతంలో ఒకటో తరగతిలో 42 సీట్లు ఉండేవని, కానీ ఇవి 32కు తగ్గించినట్లు సమాచారం ఉందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో ఎంపీ కోట ఉన్నప్పుడే 350 వరకు అప్లికేషన్లు వచ్చేవని, ఇలాంటి విద్యాలయాల్లో అడ్మిషన్లకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉందని పేర్కొన్నారు. సీట్ల పెంపుతో నిజామాబాద్ ప్రాంత వాసులకు ఎంతో లబ్ధి చేరుతుందని ఆయన వివరించారు. అదనపు సెక్షన్ల మంజూరుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, కావున రెండో సెక్షన్ నడుపుటకు త్వరితగతిన అధికారులకు ఆదేశాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు. కాగా తమ విన్నపానికి తక్షణమే స్పందించి, అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపి అర్వింద్‌కి విద్యాలయ పేరెంట్స్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

బీటీ రణదివె ఆశయాలను కొనసాగిద్దాం

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కార్యదర్శి నూర్జహాన్

కార్మికవర్గ పోరాటాల నాయకుడు కామ్రేడ్ బిటి రణదివె 34వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నూర్జహాన్, పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. బీటిఆర్ 1927లో ఎంఏ పూర్తి చేసుకొని 1948 నుండి 50 వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఉన్నారని తెలిపారు. భారత దేశ స్వతంత్రం కోసం ముంబైలో అనేక సమ్మెలు, స్వతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా రైల్వే, ఓడరేవులు, బట్టల మిల్లుల్లో పనిచేసే కార్మికులందరికీ చైతన్యం చేసి పోరాటాలు చేశారన్నారు. అనంతరం 1970లో సిఐటియును స్థాపించారని తెలిపారు. ఆయన నిరంతరం భారతదేశంలో కుల నిర్మూలన కార్మికుల కనీస వేతనం ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత సమస్యలపై పోరాటాలు ముందుండి నడిపించారన్నారు. ఆయన 1990 ఏప్రిల్ 6న చనిపోయారని తెలిపారు. పదేళ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం దేశంలో కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కార్మిక చట్టాలను రద్దు చేస్తోందన్నారు. సీఏ, ఎన్ఆర్‌సి లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా వైద్యం, ఉపాధి, నిరుద్యోగ సమస్య, కార్మికుల వేతనాలు పట్టించుకోవడంలేదన్నారు. దేశ ప్రజలను ఆహారం అందకుండా నిత్యవసర ధరలు పెంచుతూ బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాల మోపుతూ బ్యాంకింగ్ వ్యవస్థ అదే విధంగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తోందన్నారు. సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి 14 వరకు మహనీయుల స్ఫూర్తితో సామాజిక పోరాటాలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు విగ్నేష్, ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు, సుకన్య, రాజేశ్వరి, లక్ష్మి, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాజ్యాంగాన్ని రక్షించుకుందామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ శనివారం అన్నారు. రాజ్యాంగం రక్షణ యాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. కొందరు మనువాదులు రాజ్యాంగం స్థానంలో మనుధర్మ రాజ్యాంగాన్ని తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, వారికి ఈ ఎన్నికలలో వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు అనుపాల కిరణ్, రూరల్ అధ్యక్షుడు జై గంగారాం అనుపల, మండల నాయకులు ములుగు భాస్కర్, మాణిక్యం, హిందే దిలీప్, బైండ్ల పెద్ద గంగారాం, బుయ్య గంగన్న, గన్న హరీష్, సోలమన్, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో పార్లమెంట్ ఎలక్షన్ పూర్తి చేయాలి

- ఎన్నికల నిర్వహణపై అవగాహన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఓటింగ్ నిర్వహించే రోజు అదర్ పోలింగ్ ఆఫీసర్ ఎంతో ప్రాముఖ్యమని, అందరి సహకారంతో పార్లమెంటు ఎలక్షన్ పూర్తిచేయాలని తహసీల్దార్ కిరణ్మయి ట్రైనింగ్ ఆఫీసర్ రాములు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదర్ పోలింగ్ ఆఫీసర్లతో పార్లమెంటు ఎలక్షన్ ఓటింగ్ ఏ విధంగా నిర్వహించాలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో టెండర్ వోట్, చాలెంజ్ వోట్, ప్రాక్సీ వోట్, టెస్ట్ వోట్ తదితర అంశాల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అదర్ పోలింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సిరికొండ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల భాగంగా ఎన్నికల నిర్వహణ అధికారులకు వారి విధుల పట్ల శిక్షణ సదస్సు శనివారం నిర్వమించారు. ఎన్నికల విధులపై , ఎన్నికల ప్రక్రియపై, అనుసరించాల్సిన నియమాలపై అధికారులకు ఎన్నికల శిక్షణఅధికారి వై. వంశీకృష్ణ శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, రావ్, ఏఆర్ఐ నాగన్న, ఎంఆర్ఐ గంగరాజం, ఓపివోలు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: మాట్లాడుతున్న అధికారి

సైబర్ నేరాగళ్లతో అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియాలో నిజామాబాద్ పోలిస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ఇందల్‌వాయి పోలీసుల అధ్వర్యంలో ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోల్లు ప్రారంభమైనందున ధాన్యం డబ్బులు వేస్తామని రైతులకు సైబర్ మోసగాళ్లు ఓటిపి చెప్పమని ఫేక్ ఫోన్ కాల్స్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్ నెంబరు, ఎకౌంట్ నెంబరు, ఆధార్ నంబరు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లో చెప్పి మోసపోవద్దని సూచించారు. బ్యాంకు లావాదేవీలు, ఆన్లైన్ లావాదేవీల విషయంలో ఖాతాదారులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాగళ్ల ఉచ్చులో గతంలో ఎలా పడ్డారో వివరించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఇందల్ వాయి బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది నవీన్, ప్రకాష్ నాయక్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పౌచులు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఇందల్ వాయి మండలంలోని యెల్లరెడ్డి పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లికలకు 130స్కేల్స్, 130 పౌచులు, 130ఎరేజర్స్, 130బిస్కెట్ పాకెట్స్,130 పెన్సిల్స్,260 పన్నులను అందజేశారు. కార్యక్రమంలో టి రామ్మోహన్, శ్రీనివాస్, బాల శేఖర్, రాజశేఖర్, రజనీకాంత్, బాలకృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

పార్కుస్థలం కబ్జా కాకుండా చూడాలి

- కాలనీవాసులు ఆందోళన



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని భవాని నగర్ కాలనీ వాసులు శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పార్క్ కోసం ఉంచిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన భూ కబ్జా దారులు మమ్ముల్ని బెదిరిస్తున్నారని, పార్క్ భూమికి గ్రామ పంచాయతీ అనుమతులు ఇవ్వరాదని అన్నారు. కాలనీకి చెందిన పార్క్ స్థలం 100 గజాలకు పైగా ఉందని, ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు కే.చిన్న చిన్నయ్య, టి.మహేష్, కే. గంగాధర్, కే.బాలరాజు, మహిళలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల అధికారులకు అవగాహన



నవతెలంగాణ-రెంజల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లస్టర్ అధికారి ఆంజనేయులు అవగాహన కల్పించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ ఎండి ఖలీల్ అధ్యక్షతన పోలింగ్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిష్పక్షపాతంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వారికి సహాయ సహకారాలను అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐకెపి సిసిలు తదితరులు పాల్గొన్నారు.

క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలి
- రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు పరచాలి
- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి
- రైతుల కోసం పోరుబాట



కంఠేశ్వర్: మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



పాల్గొన్న కార్యకర్తలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

వరికి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల కోసం పోరుబాట పట్టారు.ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రూ. రెండు లక్షల రుణమాఫీ, క్వింటాలుకు రూ. 500 బోనస్, ఎకరానికి రూ.15వేల రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 117 రోజులు దాటినా వాటి ఊసెత్తడంలేదని పేర్కొన్నారు. అబద్ధపు హామీలిచ్చి కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వహణలోపం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు అధికారులను నియమించి అంచనా విలువ వేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీటీసీ యువ నాయకులు బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు సిర్పరాజు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, రైతు సోదరులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని, వరి క్వింటాలుకు అదనంగా రూ.5 వందలు బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు పరచాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ ఎక్స్ రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు బాల్కొండ, వేల్పూర్, మెండోరా, ముప్కాల్ మండలాల రైతులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల కోసం పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా రూ.5 వందలు బోనస్ ఇవ్వాలని, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సాక్షిగా అప్పటి సీఎల్పీ లీడర్, ప్రస్తుత డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎం.ఎస్.పి ధర కంటే అదనంగా క్వింటాలుకు రూ.5 వందలు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మీకు మీరుగా ఇచ్చిన 100 రోజుల గడువు పూర్తి అయ్యి 120 రోజులు గడిచినందున ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే హామీలు అమలు అయ్యే వరకు మీవెంట పడుతాం.. ప్రజల తరపున పోరాడుతామని అన్నారు. ఇచ్చిన హామీలు సరిగ్గా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీ ఎన్నికల్లో మళ్ళీ వారికి ఓటు వేస్తే ఎన్నికలు అయిపోయాక వీళ్ళు అమలు చేస్తారా? రైతన్నలు ప్రజలు ఆలోచించాలని కోరారు.

కేసీఆర్ ప్రేమించే రైతులు కష్టాల్లో ఉన్నారని తెలిసి ఈ మండుటెండలో కూడా పంటలు ఎండిన ప్రాంతాలకు వెళ్లి రైతులను కలుస్తూ వారికి భరోసా ఇస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌లు చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒక న్యూస్ చానల్లో విలేఖరి రైతుల గురించి అడిగితే మంత్రి కోమటి రెడ్డి నేను మ్యాచ్ చూడటానికి వెళ్ళేది ఉందనడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అయ్యా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివా? లేక దొంగవా? ఉగ్రవాదివా? జేబులో కత్తెర పెట్టుకొనేది దొంగ, మానవ బాంబు అయ్యేది ఉగ్రవాది అనే విషయాన్ని ముఖ్యమంత్రి తెలుసుకోవాలని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కర్రు కాల్చి వాత పెట్టాలని అప్పుడే ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని అన్నారు.

అరవింద్ పసుపు బోర్డు ఎక్కడ....

ఎంపీగా కవితమ్మ పసుపు బోర్డ్ తేలేదని గత ఎన్నికల్లో ఆమెను రైతులు ఓడగొట్టారు. ఇప్పుడు 5 రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తా అన్న అరవింద్ ఇక్కడ ఎంపీగా అక్కడ కేంద్రంలో వారి ప్రభుత్వం అధికారంలో ఉండి పసుపు బోర్డు తేలేదన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు రైతులు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. మళ్ళీ ఇప్పుడు అరవింద్ పసుపు బోర్డు సాధించాం అని చెబుతున్నారని, పసుపు బోర్డు సాధిస్తే ఆఫీస్ ఎక్కడ? అక్కడ నీకుర్చి చూయిస్తావా.. అని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న రైతులను పంపిస్తా వారికి పసుపు బోర్డు ఆఫీస్ చూపించాలని డిమాండ్ చేశారు.ఇంకా ప్రజలను నీ అబద్ధపు మాటలతో ఏమార్చలేవన్నారు.మొన్న పసుపు ధర పెరుగగానే ఇది మా ఘనత అని జబ్బలు చరుచుకున్న బిజెపి వాళ్ళు, మరి ఇప్పుడు రూ.5వేల ధర ఎందుకు తగ్గిందో సమాధానం చెప్పాలన్నారు. ధర లేదని పసుపు పంట వేయడం తగ్గించడంతో డిమాండ్ పెరిగి ధర పెరిగింది అంతే కాని ఇందులో అరవింద్ ఘనత లేదన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల తరపున పోరాడుతూ ఉంటాను..నాపై ఎన్ని కేసులు అక్రమంగా పెట్టాలని చూసిన వెనక్కి పోయేది లేదన్నారు. కార్యక్రమంలో వేల్పూర్, బాల్కొండ, మెండోరా, ముప్కాల్ మండలాల రైతులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సమావేశం

నవతెలంగాణ-మద్నూర్

బిజెపి మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార, జుక్కల్ అసెంబ్లీ ఇంచార్జ్ ప్రబారి ప్రసాద్ పటేల్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ పంతులు, మండలాధ్యక్షులు తుకారాం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల అబ్జర్వర్‌గా ఇమామ్



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల మైనారిటీ విభాగంలో అబ్జర్వర్‌గా గోపాల్‌పేట్‌కు చెందిన ఇమామ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ నాయకులు శనివారం తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు వారు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతుమృతి



మృతి చెందిన భూమేశ్వర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన తీరేడి భూమేశ్వర్(55) అనే రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఎస్ఐ రాజశేఖర్ వివరాల మేరకు.. భూమేశ్వర్ గ్రామ శివారులో గల తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్ళాడు. మోటారు స్టార్ట్ చేస్తుండగా బోరుకు వెళ్లే మెయిన్ కరెంటు లైన్ తెగిపోయి కిందపడి ఉండడంతో ప్రమాదవశాత్తు కాళ్ళకి కరెంట్ వైరు తగిలి షాక్‌కు గురై భూమేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు తీరేడి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.

అగ్ని ప్రమాదాలపై అవగహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీలు ఏర్పాటు



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా ఎస్టీ చైర్మన్ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ, మండల కమిటీలను శనివారం వేసి వారికి నియమాక పత్రాలను అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్టీ సెల్ కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ డివిజన్ కమిటీ, మండల కమిటీలు వేసి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్ ల చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జహీరాబాద్ పార్లమెంటు నుండి పోటీ చేస్తున్న సురేష్ శెట్కెర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కెర్ మాట్లాడుతూ..

గత అసెంబ్లీ ఎలక్షన్లో గిరిజన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి అధికారంలోకి తేవడానికి గిరిజన ఓటర్స్ ముఖ్య కారణం అని పేర్కొన్నారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజన ప్రజలు ఏకతాటిపై వచ్చి 14 ఎంపీ సీట్లను గెలిపించాలని కోరారు. ఎల్లారెడ్డి అసెంబ్లీకి సంబంధించిన ఎస్టీ సెల్ ఎనిమిది మండలాల నియామక పత్రాలను కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాలోత్ ప్రకాష్ డివిజన్, మండల చైర్మన్ల పేర్లను ప్రకటించారు.

ఎల్లారెడ్డి డివిజన్ వైస్ చైర్మన్ గా మాలోత్ సంతోష్, నాగిరెడ్డిపేట్ మండల చైర్మన్ గా వజ్యా నాయక్, ఎల్లారెడ్డి మండల చైర్మన్ గా పతులోత్ ధన్ సింగ్, లింగంపేట్ మండల చైర్మన్ గా ధారావత్ పీర్ సింగ్, తాడ్వాయి మండల చైర్మన్‌గా అశోక్ మెగావత్, గాంధారి మండల చైర్మన్‌గా బానోత్ సకరామ్, రాజంపేట మండల చైర్మన్ గా రామావత్ దేవ్ సింగ్, ఎస్-ఎస్‌నగర్ మండల చైర్మన్‌గా బానోత్ గణేష్, రామారెడ్డి మండల చైర్మన్‌గా కాట్రోత్ గోవింద్‌కు నియామక పత్రాలను అందజేశారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు పాలేపు సుబ్బయ్య కుటుంబ సభ్యులను నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ శనివారం పరామర్శించారు. సుబ్బయ్య వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అర్వింద్ పాలెపు సుబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, మండల అధ్యక్షులు కట్ట సంజీవ్, బిజెపి సీనియర్ నాయకులు రెంజర్ల గంగాధర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చింత ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి రెంజర్ల గంగాధర్, బీజేవైఎం నాయకుడు కొత్తపల్లి అరుణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఇంచార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-భిక్కనూర్

నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎక్కడ కూడా గ్రామాల్లో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు లేకుండా చూడాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండలంలోని బస్వాపూర్, సిద్ధ రామేశ్వర నగర్, గుర్జకుంటా, ర్యాగట్లపల్లి గ్రామాలలోని వాటర్ ట్యాంకులను, నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు పాటించాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దయాకర్, సౌజన్య, రేణుక, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR:NIZAMABAD
ARB.No.24 of 2024

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad Branch.
...Disputant
And
Nerlawar Nagaraj Goud & Others
...Opponents

TO,
1.Nerlawar Nagaraj Goud, S/o. Vittal Goud, Age: 29years, Occ; Private Employee, R/o.H.No: 2-67, Vill: Hangarga, Mdl: Jukkal, Dist: Kamareddy-503309.
Cell No: 8106261130.
4.Jambiga Siddu, S/o.Sangram, Age:41years., Occ:Police Constable-2010 at AR Platoon4, R/o.H No:9-96/14, Vill: & Mdl:Pitlam,Dist: Nizamabad-503310.
Cell No: 9444258999.
...Opponents No. 1 & 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted **on 15-05-2024 at 11-00 A.M.** for your appearance on that day, you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

//BY ORDER OF THIS OFFICE//
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

PUBLIC NOTICE

This is to inform public in general public that my Client Srl. **Ramagiri Kishan** S/o **Raja Lingam,** entered into an Agreement of Sale to Purchase the below mentioned Schedule Property with boundaries, from its intending Vendor Sri Ramagiri Gangadhar S/o Raja Lingam for valuable consideration. And my client already paid considerable amount as an advance.

Schedule of Property with its "Registered Sale Deed Doc. No. 6184/2003.Dated: 14-05-2003 pertaining to the "Wet Agriculture Land Bearing Sy. No. 1098, admeasuring Ac. (2.23%) Guntas OUT OF WHICH SOLD EXTENT Ac. (2-034) Guntas or (0.844) Htrs., Situated at NIZAMABAD SHIVAR, Mandal & Dist. Nizamabad, Within the Municipal limits of Nizamabad, Regn. Sub.Dist. Nizamabad and Regn. Dist. Nizamabad. (From the above Sale Deed Schedule of property the Intending Vendor already executed a Registered Gift (Settlement) Deed Doc.No.10299/2012 Dated: 18-08-2012 to an extent Ac 1-11 Guntas in favour of present intending Vendee Le, my Client). Out of which the present available land for sale is to an extent Ac.0-32½ Guntas, with the following boundaries and converted into Non-Agriculture Land use.

as bounded by
NORTH: Land of R. Kishan
SOUTH: Land of Buddai Sayanna.
EAST: Canal
WEST: Land of R. Kishan

Hence the General Public hereby informed that, whoever, having any objections, claims, rights or any sort of right over the said property with documentary proof reach/write to the undersigned within (15) days from the date of publication of this notice, else subsequent claims cannot be entertained.

Date: 06-04-2024
Nizamabad.

R. Sri Rama Goud,
Advocate,
#3-3-198, Maisamma Street,
Kotagalli, Nizamabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR:NIZAMABAD
ARB.No.19 of 2024

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch.
...Disputant
And
Arukala Kurra Laxman & Others
...Opponents

To,
2.Ankam Shyamaiah, S/o. Laxmaiah, Age: 41years., Occ: School Assistant (English), O/o. Z.P.H.S, Shabdipur, Kamareddy, R/o.H.No:6-13/C, Arepally, Vill: Talamadla, Mdl: Bhiknoor, Dist: Kamareddy-503102.
Cell No: 9848964798.
4.Malavath Ramchander, S/o. Tikya, Age: 36years., Occ: School Assistant, O/o.Z.P.H.S, Z.P.H.S Vill: Rajpet, Mdl:Ghanpur, Dist: Medak, R/o.H.No:3-29/1, Vill: Nalla madugu Chinna Thanda, Mdl: Lingampet,Dist: Kamareddy-503 124. Cell No: 8309093630.
5.Soleti Venkatesh, S/o.Anjaiah, Age: 36years., Occ:S.G.T O/o. Mandal Educational Officer, M.P. Bibipet, Dist: Kamareddy, R/o.H. No: 3-51, Vill: Muthyampet, Mdl: Domakonda, Dist: Kamareddy-503123.
...Opponents No.2,4 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted **on 15-05-2024 at 11-00 A.M.** for your appearance on that day, you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

//BY ORDER OF THIS OFFICE//
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR:NIZAMABAD
ARB.No.23 of 2024

Between:
Kapil Chits (Kakatiya) Pvt.Ltd., Nizamabad Branch.
...Disputant
And
Thurekar Dhanraj& Others
...Opponents

TO,
3.Jambiga Siddu, S/o.Sangram, Age:41years., Occ:Police Constable-2010 at AR Platoon 4, R/o.H No:9-96/14, Vill: & Mdl: Pitlam, Dist: Nizamabad-503310.
Cell No: 9444258999.
...Opponents No. 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted **on 15-05-2024 at 11-00 A.M.** for your appearance on that day, you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

//BY ORDER OF THIS OFFICE//
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR
I.A. No. 505 OF 2019
IN
O.S. No. 303 OF 2015

Between:-
Mohammed Ameer Ali
...Petitioner/Plaintiff
AND
Mohammed Sahib [died] and others
... Respondents/defendants

NOTICE

To,
5]. Najmunnisa Sulthana Begum, W/o. Wazeer Ali, aged about 62 years, occ: household, R/o. H.NO. 12-1-62/1B, NRI Colony, Nizamabad.

WHEREAS the above named Petitioner/ plaintiff has filed a suit for Perpetual Injunction and Declaring The Registered Documents are Null And Void and not Binding on The Plaintiff, against you in the above mentioned case before this Court. You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the **22nd of April, 2024 at 10-30 AM** to defend the case, failing which the said petition will be heard and determined in your absence.

//By order of court//
Sd/-
T. VENUGOPAL
Advocate for petitioner
FLAT No: 401, VENKATA SAI DURGA NILAYAM APARTMENT
OPP: HANUMAN TEMPLE ARCH, GANESHNAGAR, KARIMNAGAR-505 001.

BEFORE THE HON'BLE MEMBER MOTOR ACCIDENT CLAIM, TRIBUNAL & DISTRICT JUDGE, NASHIK (MAHARASHTRA)
(Hon'ble J.M. Dalvi Saheb)
District Judge - 07

Ramnath Sakharam Shinde Add.: Maparwadi Road, Near Trishul, Shinde Colony, Tal. Sinner, Dist. Nashik ....Claimant
V/s.
Shaheda Banu Mohd. Manzoor Ahmed,R/o. Ghar No. 9-5-32, Barkat Pura, Dist. Nazamabad, State - Telangana - 503001
Opp. No. 1.....

Whereas the Claimants has filed an application for compensation for in respect of the accidental death in Motor Vehicular accident. The vehicle Bus No. T.S.-16-UB.-3530 which was involved in the accident owned by you i.e. opponent no. 1. Notices were send to you in due course but the same were not served and returned un served.

You are hereby summons to appear before Hon'ble M.A.C.T. Nashik, Maharashtra in person or by duly instructed, authorized pleader on 10/05/2024 at 10.30 a.m. to answer the same, failing of which the claim will be heard and disposed of ex-party against you.

Given under my hand and seal of this Court on 06/04/2024

Jr. Clerk, M.A.C.T. & Dist. Court, Nashik.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR:NIZAMABAD
ARB No.21 of 2024

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch.
...Disputant
And
Mohammed Younus & Others
...Opponents

TO,
1.Mohammed Younus, S/o.Gulam Jeelani, Age: 44years, Occ:Private Employee, R/o.H.No:1-15-864, Vamboy Colony, Dist: Kamareddy-503111. Cell No: 7893298150.
5.Dasari Krishnamurthi, S/o. Ramulu, Age: 28years., Occ: Private Employee, R/o.H.No: 2-82, Vill:Banapur, Post: Korpole, Mdl: Lingampet,Dist: Kamareddy-50312 4.Cell No: 9908229307.
...Opponents No.1 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted **on 15-05-2024 at 11-00 A.M.** for your appearance on that day, you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

//BY ORDER OF THIS OFFICE//
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR:NIZAMABAD
ARB No.22 of 2024

Between:
Kapil Chits (Kakatiya) Pvt.Ltd., Kanteshwar Branch.
...Disputant
And
Neeradi Ravinder & Others
...Opponents

TO,
4.Neela Shylender, S/o.Swamy, Age: 29years., Occ:Junior Assistant, O/o.Zilla Praja Parishad, at Kamareddy, R/o.H.No:11-1-1625, Kanteshwar, Nizamabad-503002. Cell No:9000604330.
5.Nyalapatla Pandari Goud, S/o. Baba Goud, Age: 42years, Occ: Business, R/o.H.No:4-158/1,Vill: Mahagaon, Mdl: Bhainsa, Dist: Nirmal-504103.Cell No: 9704404862.
...Opponents No.4 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted **on 15-05-2024 at 11-00 A.M.** for your appearance on that day, you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

//BY ORDER OF THIS OFFICE//
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD